**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 28 .06.2017.**

## బస్టాండ్‌లోని ప్రయాణికుల తొందరపాటును అదునుగా చేసుకుని మోసాలు చేస్తున్న 12 మంది వ్యక్తులతోపాటు 4గురు జువైనల్స్ అరెస్టు.

ది.17.06.2017న సాయంత్ర సమయంలో ఒక వ్యక్తి విజయవాడ నగరంలో పండిట్‌నెహ్రూ బస్టాండ్‌లో ఉన్న ఒక దుకాణంలోని దుకాణాదారుడు రూ.4000/- చిల్లర ఇస్తాను అన్నట్లు అతని వద్ద ఉన్న రెండు రెండు వేల నోట్లను తీసుకుని చిల్లర ఇచ్చే క్రమంలో అతనికి సుమారు రూ.1100/- తక్కువ ఇచ్చి మోసం చేసినట్లు నాల్గవ సింహం యాప్‌లో ఫిర్యాదు చేయగా వెంటనే ఫిర్యాదును స్వీకరించిన కృష్ణలంక పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తును ప్రారంబించారు.

ఈ క్రమంలో విజయవాడ నగరంలోని పండిట్‌నెహ్రూ బస్టాండ్‌లో ఉన్న దుకాణాదారులు మోసాలకు పాల్పడుతున్నారని వచ్చిన ఆరోపణలలో నిజనిజాలను తెలుసుకొనుటకుగాను నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు డి.సి.పి గారి పర్యవేక్షణలో ఏ.సి.పి సౌత్ గారు మరియ కృష్ణలంక ఇన్స్‌పెక్టర్ గారు మరియు వారి సిబ్బందితో కలిసి ది.26.06.2017న రాత్రి సమయంలో ప్రయాణికులులాగా బస్టాండ్‌లోని దుకాణాలకు వెళ్ళి రెండు వేల నోటును ఇచ్చి ఏదోఒక వస్తువు కొని చిల్లర తీసుకోవడానికి బస్సువెళ్ళిపోతుంది, తొందపడినట్లు ప్రవర్తించగా అదే అదునుగా చేసుకున్న దుకాణాదారులు ఇవ్వవల్సిన చిల్లర కంటె తక్కువ చిల్లర ఇచ్చి మోసం చేస్తున్న 12 మంది దుకాణాదారులను మరియు 4 గురు జువైనల్స్‌లను అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి సుమారు రూ.28,600/- నగదును స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేయడం మరియు జువైనల్స్‌లను జూవైనల్‌హోంకు తరలించడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే....నిందితులు విజయవాడలోని వివిద ప్రాంతాలకు చెందిన 1) బెజవాడ వెంకటేశ్వర రావు (27సం॥), 2) పేసరి వెంకటేశ్వర రావు (44సం॥), 3) వల్లభనేని వెంకటేశ్వర రావు అలియాస్ చిన్నా (28సం॥), 4) యర్రగట్ల రవికుమార్ (35సం॥), 5) మండాపు దుర్గాప్రసాద్ అలియాస్ మండాబి (36సం॥), 6) రాచూరి సురేష్ (40సం॥) 7) పెనుమచ్చ వెంకట రామరాజు అలియాస్ వర్మ (49సం॥), 8) మాగంటి వెంకటేశ్వర శర్మ (50సం॥), 9) లోడా ఏసు (30సం॥), 10) యర్రగట్ల విజయ్‌కుమార్ (39సం॥), 11) కోనగారి క్రాంతి (34సం॥), 12) ఉన్నా హరీష్ కుమార్ (25సం॥), మరియు నలుగురు జువైనల్స్‌లను అదుపులోనికి తీసుకుని విచారించగా

వీరందరు విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో దుకాణాలను నిర్వహిస్తుంటారు. వీరందరూ బస్టాండ్‌కు వచ్చిన అమాయక ప్రజలను మరియు కంగారుపడుతున్న వ్యక్తులను అదునుగా చేసుకుని వారికి రెండు వేల రూపాయల నోటుకు చిల్లర ఇస్తాను అని చెప్పి వారి వద్ద ఉన్న నోట్లను తీసుకుని వారికి చిల్లర ఇచ్చే క్రమంలో తక్కువ చిల్లర ఇచ్చి మోసం

**(మిగతాది 2వ పేజీలో...)**

చేస్తుంటారని, అంతేకాకుండా ఎవరైనా బస్సు వెళ్ళిపోతుందనే తొందర్లో వచ్చి రూ.500/- లేక రూ.2000/- నోటును ఇచ్చి ఏదైనా వస్తువు కొన్న సమయంలోవారికి ఇవ్వవల్సిన చిల్లర కంటే పది రూపాయలు తక్కువ చిల్లర ఇస్తారు వారు లెక్కపెట్టుకుని పదిరూపాయలు తగ్గిందని అడిగితే అవునా ఒక సారి ఇవ్వండి అని వారి ముందు లెక్కపెట్టినట్లు నటించి అందులోంచి వారికి తెలియకుండా ఎంతో తెలివిగా అందులో ఉన్న నగదును కాజేసి స్వారీసార్ చూసుకోలేదు అని చెప్పి వారు ఇచ్చిన నోట్లకు పది కలిపి ఇస్తారు. వారు హడావిడిలో మరోక సారి లెక్క చూసుకోకుండా వెళ్ళిపోతారు. ఈ విధంగా దుకాణంలోని వారు యాత్రికులను మోసం చేస్తున్నారు.

ఈ నిందితులలో కొంతమంది అయిన 1) బెజవాడ వెంకటేశ్వర రావు (27సం॥), 2) పేసరి వెంకటేశ్వర రావు (44సం॥), 3) వల్లభనేని వెంకటేశ్వర రావు అలియాస్ చిన్నా (28సం॥), మరియు 4) యర్రగట్ల రవికుమార్ (35సం॥), మరియు నలుగురు జువైనల్స్ బస్టాండ్‌లోని వివిధ దుకాణాలలో ఉంటూ వీరి వద్దకు వచ్చిన అమాయకులను మరియు తొందరలో ఉన్న వారిని గమనించి పైన తెలిపిన విధంగా వారిని మోసం చేస్తుంటారు. మిగిలిన మండాపు దుర్గా వరప్రసాద్ అలియాస్ మండాబి (36సం॥), లోడా ఏసు (30సం॥), యర్రగట్ల విజయ్‌కుమార్ (39సం॥), కోనగారి క్రాంతి (34సం॥), మరియు ఉన్నా హరీష్ కుమార్ (25సం॥)లు ఆయా దుకాణాల ఓనర్లు, వీరు వారి వారి దుకాణాలలో పని చేయు వ్యక్తులు వారి షాపుకు వచ్చి యాత్రికులను పైన తెలిపిన విధంగా మోసం చేయగా వచ్చిన నగదులో కొంత వాటాను తీసుకుంటారు. మరియు వారి షాపులలో పనిచేయు వ్యక్తులకు ఈ విధంగా చేయాలని వారికి నేర్పిస్తుంటారు.

అంతేకాకుండా వీరిలో రాచూరి సురేష్ (40సం॥) పెనుమర్చ వెంకట రామరాజు అలియాస్ వర్మ (49సం॥), మరియు మాగంటి వెంకటేశ్వర రావు (50సం॥), వీరు రోజు ఉదయం పూట బస్టాండ్‌లో ఉన్న అన్ని షాపులకు చిల్లర రూపేణా అనగా వంద, యాభై, ఇరవై మరియు పది నోట్లను ఇచ్చి సాయంత్రానికి ఇచ్చిన చిల్లర వందకు పది లేదా పదిహేను రూపాయలను అధనంగా తీసుకునే విధంగా చేస్తుంటారు. వీరు ఎప్పటికప్పుటు షాపుల వద్దకు వచ్చి షాపులోని వ్యక్తులకు చిల్లర ఇస్తుంటారు. సాయంత్రం వచ్చి వారు ఇచ్చిన మొత్తానికి 10 లేదా 15 శాతం అదనంగా చేర్చుకుని వారి వద్ద నుండి తీసుకుంటారు.

ఈ విధంగా వీరందరు బస్టాండ్‌లోకి వచ్చిన యాత్రికులను మోసం చేస్తుంటారు. ఈ క్రమంలో పండిట్‌నెహ్రూ బస్టాండ్‌లో జరుగుతున్న మోసాలపై వచ్చిన ఆరోపణలలో నిజనిజాలను తెలుసుకొనుటకుగాను ఏ.సి.పి సౌత్ గారు మరియ కృష్ణలంక ఇన్స్‌పెక్టర్ గారు మరియు వారి సిబ్బందితో కలిసి ది.26.06.2017న రాత్రి సమయంలో ప్రయాణికులులాగా బస్టాండ్‌లోని దుకాణాలకు వెళ్ళి అక్కడ మోసాలకు పాల్పడుతున్న 12 మంది వ్యక్తులను మరియు 4గురు జువైనల్స్‌లను అదుపులోనికి తీసుకుని వారి వద్దనుండి రూ.28,600/- నగదును స్వాధీనం చేసుకుని, అరెస్టు చేయడం మరియు జువైనల్స్‌లను జువైనల్‌హోంకు తరలించడం జరిగింది.

-- xx --